అదిగదిగో ఆశలు రేపుతూ ఎదురుగా వాలే ఎన్నో వర్ణాలు

ఇదిగిదిగో కలలను చూపుతూ ఎదలను ఏలే ఏవో పైనాలు

ఎగిరొచ్చే ఆ గువ్వలా చిగురించే ఈ నవ్వులా సాగే సావాసం

ప్రతి హృదయంలో ఆ కల నిజమైతే ఆపేదెలా పొంగే ఆనందం

కలైనా ఇదో కథైనా రచించే ఏవో రాగాలే

ఈ సమయం ఏ తలపులలో తన గురుతుగ విడిచెళుతుందో

ఈ మనసుకు జత ఏదంటే తను ఏమని బదులిస్తుందో

వరమనుకో దొరికిన జీవితం ఋతువులు గీసే రంగుల ఓ చిత్రం

ఈ పయనం ఏ మలుపులో తన గమ్యాన్నే చేరునో చూపే దారేదీ

వరించే ప్రతీ క్షణాన్నీ జయించే స్నేహం తోడవనీ

తన గూటిని వెతికే కళ్ళు గమనించవు ఎద లోగిళ్ళు

తలవాల్చిన మలి సంధ్యల్లో శెలవడిగెను తొలి సందళ్ళు

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy